తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 23-05-2025 పేజీ :-10

## ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ తిర్పతయ్య కు ఎస్సై ప్రమోషన్

నాగర్ కర్నూల్, మే 22 ప్రజా జ్యోతి : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కూరాకుల తిర్పతయ్య కు ఎస్సై ప్రమోషన్ రావడంతో గురువారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునందన్ ఎస్సై బ్యాడ్జిని ధరింపజేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్,సిబ్బంది పాల్గొన్నారు.




## సాగు నీటి ప్రాజెక్టుల భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి

**-ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి నాయక్**

**-జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, మే 22 (ప్రజా జ్యోతి) :** పాలమూరు రంగారెడ్డి,కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మిగిలి పోయిన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి నాయక్,కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అమరేందర్,సాగునీటి పారుదల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు,ఆర్.డి.వో, తహసిల్దార్, సర్వే ల్యాండ్ అధికారులతో జి.రవి నాయక్,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి నాయక్,కలెక్టర్ బాదావత్ సంతోష్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తి చేయాలన్న కృత నిశ్చయంతో ఉందని,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పూర్తి స్థాయిలో పనులను చేపట్టాలని, నీటి పారుదల,రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేయాలన్నారు.జిల్లాలోని వివిధ ప్యాకేజీలలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు.




# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించండి

**-అధిక సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్, మే 22 ప్రజా జ్యోతి వా:** కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వేగంగా తరలించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం ధాన్యం కొనుగోలు పై జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్,వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులు హైదర్ అలీ, రాజేందర్,డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు, డి సి వో రఘునాథ రావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుడుతూ జిల్లా లో వర్షాలు కురుస్తున్న సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని రానున్న రెండు రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని,కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా ఉండేలా టార్పాలిన్లు,పాలిథిన్ షీట్లు రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచాలని,పొలాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని,టార్పాలిన్ కవర్లతో పూర్తిగా కప్పి ఉంచాలని జిల్లా కలెక్టర్ తెలిపినారు.వరి ధాన్యం కొనుగోలు విషయం పై తహసిల్దార్లతో పర్యవేక్షణ చేయించాలని అధికారులకు సూచించారు.మిల్లర్ల పూర్తి సహాయ సహకారాలు తీసుకోవాలని,లారీ ఓనర్ అసోసియేషన్ సహకారంతో అధిక సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు,రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని,జిల్లాలో ఇప్పటికే అధిక శాతం దాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు వారం రోజుల లోపు మిగతా లక్ష్యాలను పూర్తి చేయుటకు అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం రవాణా పై ఉందని సూచించారు,రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అవసరమైన సిబ్బందిని పూర్తిగా అందుబాటులో ఉంచాలని, స్థానిక వ్యవసాయ అధికారులు, కేంద్రాల నిర్వహకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులకు సూచించారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-మండల వ్యవసాయాధికారిని నీతి**

**నాగర్ కర్నూల్, మే 22 ప్రజా జ్యోతి**

కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిణి నీతి అన్నారు. గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని విత్తనాలు,మందుల దుకాణాలను ఆకస్మికంగా తనకి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమానం ఉన్న దుకాణాలలో విత్తన శాంపిళ్ళను సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు ఆమె తెలిపారు.



# 5 రూపాలా నాణాలతో హనుమంతుని అద్భుత చిత్రం

**రూపొందించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**

**రామనామం ఎక్కడ వినిపిస్తే అక్కడ హనుమా ఉంటాడన్నారు**



**గజ్వేల్ ప్రజాజ్యోతి మే 22 :** హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా 5రూపాలా నాణాలు (బంగారం వర్ణం గల) ఉపయోగించి హనుమాన్ ప్రతిరూపాన్ని అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించి రామభక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, కళాకారుడు రామకోటి రామరాజు గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామం ఎక్కడ వినిపిస్తుందో అక్కడ హనుమంతుడు కొలువై ఉంటాడన్నారు. అనుక్షణం రామ నామంలో లీనమయ్యే హనుమంతునిలా మనమందరం రామనామాన్ని జపించాలన్నారు. గత 30 సంవత్సరాలనుండి భవంతుని సేవలో గడిపి ఎన్నో చిత్రాలు చిత్రించానన్నారు. భగవంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**చేర్యాల, మే 22 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర స్థానిక రామాయలం నుండి నేతాజీ రోడ్ అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు కన్నులపండుగగా కొనసాగింది. ఈ శోభాయాత్ర చిన్నపిల్లల వేషధారణలు,మహిళల కోలాటాలు మరియు భక్తిపాటలతో, స్వామి వారి నామస్మరణతో శోభాయామనంగా కొనసాగింది. ఈ శోభాయాత్రలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు

## రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**చిన్నకోడూర్, మే 22 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోఆయా గ్రామాలలోని అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం రైతన్నలకు అండగా ప్రభుత్వం ఎల్లవేళలా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం. మహేందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన వడ్లు ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుంది .ఎలాంటి ఆందోళనలు చందవద్దని రైతులకు సూచించారు.

## గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలకు నోటీసులు

**చేర్యాల,మే 22(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకు గురువారం నోటీసులు అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య తెలిపారు. అదే విదంగా మరో ప్రైవేట్ ఒక్లే పాఠశాలలో సీబీఎస్ఇ గుర్తింపు లేకున్న తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్న ఆ పాఠశాలకు నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి మోసపోవద్దని తల్లిదండ్రులను కోరారు.

# ఉపాధ్యాయ శిక్షణ తరగతులను సందర్శించిన జిల్లా విద్యాధికారి శ్రీ నివాస్ రెడ్డి

**రాయపోల్ మే 22 ప్రజా జ్యోతి :** రాయపోల్ ఉన్నంత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం సందర్శించి పలు సూచనలు చేయడం జరిగిందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ రోజు వివిధ అంశాల పట్ల పలు సూచనలు చేస్తూ గతములో జరిగిన శిక్షణ కార్యక్రమలకు ఇప్పుడు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల మధ్య తేడాను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుత విద్యార్థుల సామర్థ్యలకు అనుగుణంగా విద్య బోధన అప్డేట్ వెర్షన్ లో అందించాలని ఉద్దేశ్యంతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు పాఠశాలల్లో ఈ విద్య సంవత్సరము విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అందరు ఉపాధ్యాయులు పాల్గొనడం సంతోషం అని సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతు శిక్షణ కార్యక్రమము లో రిసోర్స్ పర్సన్లు చెప్పే సబ్జెక్టు వారి అంశాలను చక్కగా పాఠశాల



స్థాయిలో అమలు అయ్యేవిధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులందరికి తెలియపరిచారు. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# మోత్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**దోమ మే 22 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గురువారం నాడు ఇందిరమ్మ ఇళ్ళు పథకం లో భాగంగా అర్హులైన పేదలకు ఇళ్ళు మంజూరు చేయుటకై అధికారులు గ్రామంలో తిరుగుతూ ఇళ్ళ స్థలాలను,సంబంధిత వివరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళను నిజమైన అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరుగుతుందని,ఇళ్ళు మంజూరు అయిన వారు 60 గజాలకు మించకుండా తమ సొంత స్థలాల్లో ఈ గృహాలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకం ఇళ్ళు లేని నిరుపేదలకు ఒక వరం లాంటిదని,ఇళ్ళు కట్టుకోవడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ ఇళ్ళు మొదటి విడతలో 25 నుండి



27 ఇళ్ళ వరకూ మన గ్రామానికి మంజూరు అయ్యాయని,రెండవ విడతలో మరొక 30 నుండి 35 ఇళ్ళ వరకూ రాబోతున్నాయని ఈ ఇళ్ళ మంజూరుకు తోడ్పాటునందించిన మన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విమెన్ ఫర్ ట్రీస్

**పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ::**



**కొడంగల్ మే 22 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ పురపాలక సంఘం పరిధిలో అమృత్ మిత్ర కార్యక్రమము లో భాగంగా నిర్వహించిన విమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమములో పాల్గొన్న కొడంగల్ మున్సిపల్ కమీషనర్ శ్రీ.బలరాం నాయక్ గురువారం మధ్యాహ్నం 3.00 గం.లకు కొడంగల్ మున్సిపాలిటీలో తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన అమృత్ మిత్ర కార్యక్రమములో భాగంగా విమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమము నిర్వహించారు ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ .బలరాం నాయక్ పాల్గొని కార్యక్రమమును ఉద్దేశించి స్వయం సహాయక సంఘ సభ్యుల ద్వారా మొక్కలు నాటుట మరియు వాటి సంరక్షణ బాధ్యతల గురించి వివరించడం జరిగింది, మొక్కలు నాటి వాటి బాగోగులు చూసుకునే బాధ్యత కూడా మహిళా సంఘ సభ్యులదే అని అందుకు గాను అట్టి స్వయం సహాయక సంఘానికి ఆర్థిక సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మెప్మా పట్టణ సమన్వయ అధికారి శ్రీ.ఎం.వెంకటేష్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీ.భరత్ ,కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీమతి.రాజేశ్వరి , మరియు మెప్మా రిసోర్సు పర్సన్లు స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు బోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని

**నాగర్ కర్నూల్, మే 22 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రతి ఉపాధ్యాయుడు తమ బోధనా పద్ధతులను కాలానికి అనుగుణంగా మెరుగు పరుచుకొని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు లీడర్ సీఫ్ క్వాలిటీ మరియు కంటిన్యూవస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ పై కొనసాగుతున్న శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించి,శిక్షణ పాల్గొంటున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంగూరు మండల ఉపాధ్యాయులను ఉద్దేశించి దిశానిర్దేశం చేశారు.





## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ . మే .22 ,( ప్రజా జ్యోతి ):** విశ్వనగరం లో ప్రఖ్యాతి గాంచిన సికింద్రాబాద్ తాడ్ బంద్ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. ఆలయ అధికారులు పూజారులు దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు. ఆలయ పూజారులు సత్యం , శంకర్ , జై కృష్ణ రమణ ల ఆధ్వర్యంలో రుద్ర సూక్తమ, ఫల పంచామృతాలు, 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. ఈ సందర్బంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సహస్రనాగవల్లి సహిత సహస్రనామార్చన 1085 తమలపాకులతో నిర్వహించారు. మహా హారతి అంతరం స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించారు , జై శ్రీ రామ్ జై జై శ్రీ రామ్ నామస్మరణలతో ఆలయప్రాంగణం మారుమ్రోగిపోయింది , హనుమాన్ మల ధారణలో వున్నా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు . హనుమాన్ జయంతి పురస్కరించుకు ని బోయినపల్లి లో తోకట్ట హనుమాన్ ఆలయం , పుల్లారెడ్డి బంగాళా వద్ద వున్నా ఆ%మా%జనేయ స్వామి ఆలయం , సీతారామ్ పురం లోని శివ పంచాయతన ఆంజనేయ స్వామి ఆలయం , బోయినపల్లి చెక్ పోస్ట్ వద్ద వున్నా యోగాంజనేయ స్వామి ఆలయం , ఫ్రెండ్స్ కాలనీ లో ని హనుమాన్ దేవాలయం తోపాటు వివిధ ఆయాలయలో వేడుకలు ఘనంగా జరిగాయి .

## మంజీరా నదిపై రోడ్ కమ్ డ్యాం నిర్మాణంతో తాగునీటి సాగునీటి అవసరాలు తీర్చాలి..

**మంజీర నది పై డ్యాం నిర్మాణాన్నిస్వాగతించిన జిల్లా సిపిఎం పార్టీ**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**



**కల్హ్ ర్. 21.మే ట ప్రజా జ్యోతి.:** మంజీరా నదిపై డ్యాం నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను సిపిఎం స్వాగతిస్తోందని ఈ డ్యాం నిర్మాణంతో జిల్లా ప్రజల తాగునీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలు తీర్చాలని రైతులకు మేలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు.. నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం రాయిపల్లి వద్ద మంజీరా నదిపై రోడ్ కమ్ డ్యాం నిర్మించాలని ప్రభుత్వం పరిశీలించడం పట్ల హర్షం చేస్తున్నామని అన్నారు. ఆచరణలోకి తీసుకువచ్చి డ్యాం నిర్మాణం వ్యయం అంచనా వేసి బడ్జెట్ కేటాయింపులు చేయాలని అన్నారు. నారాయణఖేడ్ తో పాటు ఆందోల్, జహీరాబాద్ ప్రాంతాల ప్రజల తాగునీటి సాగునీటి అవసరాలు తీర్చాలని అన్నారు. దీంతో గ్రౌండ్ వాటర్ కూడా పెరుగుతుందని అన్నారు. బసవేశ్వర సంగమేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు కూడా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మంజీరా నదిపై ఇప్పటికే అనేక ఎత్తిపోతల పథకాలు ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. వాటిని వినియోగం లోకి తీసుకురావాలని అన్నారు..

# అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల పట్టణం, మండల పరిధిలోని సింగప్ప గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య భూమి పూజ చేశారు. అనంతరం సింగప్ప గూడ, చేవెళ్ల పట్టణంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరు సొంతింటిని కలిగి ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 60 గజాల లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలని విడతలవాడిగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందజేస్తారన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు కచ్చితంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు ఇలా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని అవసరమైతే గ్రామాలలో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎంపీడీవో హిమబిందు, ఎంపీ ఓ విఠలేశ్వర్, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల



పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు అలీ, వెంకటేశం గుప్తా, లావణ్య శంకర్, భీమయ్య, జాంగిర్, రామచంద్రయ్య గౌడ్, పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, పాటి దామోదర్ రెడ్డి,బక్క రెడ్డి యాది రెడ్డి, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, శివకుమార్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, గణపురం నరేందర్, మైనార్టీ నాయకులు చాన్ పాషా, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, రవీందర్, బుర్ల మహేష్, మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, శేఖర్, ప్రమోద్, పొట్ట ప్రశాంత్, శ్రీశైలం, రవి, పొట్ట దయాకర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్**




రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోందని అన్నారు. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్ధులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుందని అన్నారు.ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కొనసాగించాలన్నారు. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



## రానున్న వర్షాకాలం నేపథ్యం లో దోమల నియంత్రణకు చర్యలు

**కంటోన్మెంట్/ సికింద్రాబాద్, మే 22 ( ప్రజా జ్యోతి):** రానున్న వర్షాకాలం నేపథ్యం లో దోమల నియంత్రణకు చెర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ తెలిపారు . జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని దోమల నియాత్రణకు గురువారం జిహెచ్ఎంసి ఫోగింగ్ సిబ్బందిని డివిజన్ లలో ఏర్పాటు చేస్తున్నది ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సిబ్బంది కలవగా ఏరియా కు సంబం ధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు దోమల బారిన పడకుండా ఎప్పటి ్పుడు ఫోగింగ్ చేస్తున్నామని తెలిపారు, ప్రజలు కూడా చెత్త కుప్పలు పెడితే,పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండక పోగ దోమల నిలయంగా మారుతుంది అని అన్నారు రానున్నది వర్షాకాలం సందర్భంగా దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకో వాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో కార్య కమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్ యూనస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం

**కేశంపేట మే 22 ( ప్రజా జ్యోతి) :** కేశంపేట మండలంలోని చౌలపల్లి, మంగళ గూడ, కొత్తపేటలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో కిష్టయ్య తెలిపారు. ఆయా గ్రామాల్లో 56 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## జన హితం కోసం జిఎంఆర్

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం భూమి అంశంలో నష్టపోతున్న అసైన్ మెంట్ భూమి లబ్ధిదారులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. గ్రామంలో ఆధునిక వసతులతో పాఠశాల నిర్మాణం పూర్తయితే నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందని భావించి సంబంధిత భూమి లబ్ధిదారులతో ఇటీవల చర్చించి... పాఠశాల నిర్మాణానికి భూమి అందించేలా వారిని ఒప్పించారు. ఈ మేరకు గురువారం గ్రామ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం ఆవరణలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో భూమి లబ్ధిదారులు జొన్నాడ మహేష్, జహంగీర్ కు 5 లక్షల రూపాయల చొప్పున..10 లక్షల రూపాయల సొంత నిధులు అందజేశారు. పాఠశాల నిర్మాణానికి భూమి అందించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనం

**రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనంఅని శంషాబాద్ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ నూతనంగా నిర్మించి తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు మొగ్గపోసి, అనంతరం ఓల్డ్ గొల్లపల్లి నుంచి మక్తల్ వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనం అని ఆయన అన్నారు. అధికారుల చేతుల మీదుగా ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులకు మక్త ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. మక్త ఓల్డ్ గొల్లపల్లి వాసులకు సరైన రోడ్డు సౌకర్యం లేని నేపథ్యంలో ఆ రెండు ప్రాంతాల మీదుగా



నూతనంగా సిసి రోడ్డును నిర్మించేందుకు పండ్లను ప్రారంభించడం జరిగిందని ఆ పండ్లను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు నిలబెట్టుకొని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూసే బాధ్యత మాపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, యాది, చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇవి రోడ్లా చెరువులా?

**ముని పల్లి ,మే 22(ప్రజా జ్యోతి):** ఈ రోడ్లను చూస్తే ఇవి రోడ్లు కావు చెరువులు అనేలా ఉన్నాయి ముని పల్లి మండలములోని రోడ్లన్నీ.మండలము లోని ఏ ప్రాంత రోడ్డు ను చూసి నా చెరువులను తలపించేలా కనిపిస్తున్నాయి. గత సంవత్సరం నుంచి రోడ్ల సమస్యలపైన వరుస కథనాలను ప్రచురిస్తున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా అనిపించటము లేదేమో కాబోలు. ప్రజలు యేమైపోయిన మాకేమి పర్వా లేదు అధికారము ఇచ్చారు చాలు అన్నట్లు వుంది ప్రభుత్వాల వరుస. తాటి పల్లి నుండి మక్త క్యాసారము , బే లూరు వరకు,సుమారు 12.కి. మీ. ముని పల్లి నుండి బుస్సా రెడ్డి పల్లి సింగూరు ప్రాజెక్టు వరకు సుమారు 13 కి. మీ.వరకు.ముని పల్లి నుండి ఖమ్మం పల్లి,చిన్న చెల్మడ,బో ద పల్లి,పిల్లోడి గ్రామము వరకు.చిన్న చెల్మెడ నుండి అంతారము వరకు, అల్లా పూర్ నుండి తక్కడపల్లి వరకు ,రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాములో ప్రధానంగా రోడ్ల సమస్య కారణంగా ప్రజల నుండి ఆశించినంతగా స్పందన రాకపోవడంతో ప్రజలు మార్పు కోరుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక కూడ పరిస్థితి లో ఏలాంటి మార్పు లేదు అని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మంత్రి , ఎమ్మెల్యే,దామోదర రాజనర్సింహ గారు జర స్పందించి రోడ్ల



సమస్యా తీర్చాలని , రాబోయేదివర్షా కాలం కాబట్టి సమస్యా తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రమాదాలు జరుగుతున్నాయి అని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## ఘనంగా కటాక్ష సిల్క్స్ ప్రారంభోత్సవం

**ల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ పరిధిలోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రముఖ సామాజిక వేత్త, ఆధ్యాత్మిక చింతన కలిగిన ప్రొప్రైటర్ నరసింహ ఆధ్వర్యంలో కటాక్ష సిల్క్స్ ను అంగరంగ వైభవంగా ప్రముఖ యాంకర్ సుమ కనకాల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ బోలెడన్ని వెరైటీలతో కటాక్ష సిల్క్స్ అందించే చీరలు ప్రజల మనసును ఆకర్షిస్తుందని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటు ధరలో ఆకర్షణీయమైన వస్త్ర నిలయంగా కటాక్ష సిల్క్స్ నిలువబోతుందని ఆకాంక్షించారు. సందర్భంగా కటాక్ష యజమాని నరసింహ మాట్లాడుతూ... ఇది మా మొదటి బ్రాంచ్ అని, రాబోవు రోజులలో ప్రజలకు మరింత చేరువై ప్రజల ఆశీర్వాదంతో యాంకర్ సుమ ఆశించినట్లుగా అనేక బ్రాంచీలు పెట్టడానికి మేం సిద్ధంగా ఉన్నామని అన్నారు. వనస్థలిపురం ప్రాంతమే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు మా కటాక్ష సిల్క్స్ ద్వారా మేము అన్ని సామాజిక ప్రజలకు మరింత దగ్గర కానున్నామన్నారు. ప్రారంభం రోజే రికార్డు స్థాయిలో చీరలు అమ్ముడుపోయాయని, వినియోగం చేసిన ప్రజలు సంతోషంతో వెళ్లడం, మాకు తెలిసిన శ్రేయోభిలాషులకు కూడా వివిధ మాధ్యమాల ద్వారా ఈ



విషయాన్ని చేరవేస్తామని చెప్పడం మాకు మరింత ఆనందాన్ని చేకూర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, కటాక్ష సిల్క్స్ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారని అన్నారు.

# 10 లక్షల రూపాయలతో స్వామి వివేకానందపార్కులో ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** వైదేహి నగర్ కాలనీ స్వామి వివేకానంద పార్కులో నూతన ఓపెన్ జిమ్ పరికరాలను కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో లిబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఓపెన్ జిమ్ పరికరాలను కాలనీ పార్కులో ఏర్పాటు చేయించినందుకు కార్పొరేటర్ కాలనీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు మరియు వారిని గౌరవించడము జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే ఒకటొకటిగా కాలనీలో అభివృద్ధి మరియు సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం కార్పొరేటర్ సీనియర్ సిటిజన్స్ కొరకు తన సొంత నిధిలో నుంచి 50 వేల రూపాయలను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు అధ్యక్షులు సిహెచ్ మల్లేశం మరియు కోశాధికారి జయరామ శర్మ గారికి 50, వేలు రూపాయలు అందజేయడము




జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిహెచ్ వెంకటేశ్వర్లు, జై కిషన్ రావు, శివరాం ప్రసాద్, నామ కోటేష్, నరసింహారెడ్డి, జంగారెడ్డి, సురేష్ , శ్రీమతి సుజాత డాక్టర్ రాజగోపాల్, అచ్చయ్య, సీనియర్ సిటిజన్ వైదేహి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ మల్లేశం, వెంకటేశ్వరరావు, జైరాంశర్మ ,రామన్ చౌదరి, అప్పారావు, పార్టీ నాయకులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో రెండో స్థానంలో ప్రవళిక

**యాచారం, మే 22 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బయోడైవర్సిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవశాస్త్ర వైవిధ్య దినోత్సవం సందర్భంగా నగరంలోని బిర్లా ప్లాంటోరియం భాస్కర ప్లాంటోరియం వద్ద వన్యజీవులు క్రిమి కీటకాలు అన్న అంశంపై రాష్ట్రస్థాయి ఛాయాచిత్ర (ఫోటోగ్రఫీ) పోటీలను నిర్వహించారు. పోటీల్లో మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు ప్రవళిక పాల్గొని తన అసాధారణ నైపుణ్యంతో ఛాయాచిత్ర పోటీల్లో పాల్గొని అత్యుత్తమంగా రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో రాణించింది. ఈ సందర్భంగా గురువారం ప్రవళికకు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సువర్ణ, తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు కాళి చరణ్, ఖర్డాడే ఐఏఎస్ సెక్రెటరీ పాల్గొని ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రం, అవార్డును అందజేశారు. ప్రవళిక ఛాయాచిత్ర పోటీల్లో పాల్గొని పోటీలకు అనుగుణంగా ఫోటోగ్రఫీలో ఇచ్చిన అంశంలో కళాత్మకంగా నైపుణ్యం ఉట్టిపడేలా రాణించడం అద్భుతమని ప్రవళికను ప్రశంసించారు. ప్రవళిక మరెన్నో అద్భుతాలను సాధించాలని ఆకాంక్షించారు.

## బిజీ -3 పత్తి విత్తనాలను కొనొద్దు :

**ఏ డి ఏ. నూతన్ కుమార్ వ్యవసాయ డివిజన్ అధికారి.**

**కల్హే ర్. 21. మే ట ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హే ర్ లో నారాయణఖేడ్ వ్యవసాయ డివిజనల్ అధికారి ఏ డి ఏ నూతన్ కుమార్ సంభాషిస్తూ నియోజకవర్గానికి



చెందిన రైతులు బిజీ -3 పత్తి విత్తనాలు రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని తెలిపారు. బిజీ. 3. పత్తి విత్తనాలను ఎవరైనా గ్రామాల్లోకి వచ్చి అడ్వాన్స్ డబ్బులు తీసుకొని విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు ఇలాంటి ప్రకటనలు గాని. ఏ ఇతర ఇతర లాభం కూర్చే అధిక మొత్తలు వస్తాయని చెప్పే పత్తి విత్తనాలను అమ్మే వారిని గుర్తించి వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు

## రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, తెలంగాణ 45వ త్రైమాసిక సమీక్షా సమావేశం

రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (%బాదీజ%), తెలంగాణ తన 45వ త్రైమాసిక సమీక్షా సమావేశాన్ని ఈరోజు అనగా 22.05.2025న హోటల్ మారిగోల్డ్, హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది మరియు మార్చి 2025తో ముగిసిన త్రైమాసికంలో తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంకుల పనితీరును సమీక్షించింది మరియు 2025 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకుల వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ప్రారంభించింది. సమావేశంలో పాల్గొన్నవారు:

2. సందీప్ కుమార్ సుల్తానియా, %×ూూ%, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆర్థిక), %+శీజ్%. తెలంగాణకు చెందిన

3. శ్రీ ఎన్ శ్రీధర్, %×ూూ%, ప్రిన్సిపల్ సెక్రటరీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ప్రభుత్వం. తెలంగాణకు చెందిన

4. శ్రీ ఎ శరత్, %×ూూ%, సెక్రటరీ, గిరిజన సంక్షేమ శాఖ, ప్రభుత్వం. తెలంగాణకు చెందిన

5. శ్రీ ఇ శ్రీధర్, %×ూూ%, కార్యదర్శి, %దీజ% సంక్షేమ శాఖ, %+శీజ్%. తెలంగాణకు చెందిన

6. శ్రీ చిన్మోయ్ కుమార్, రీజనల్ డైరెక్టర్, %=దీ×%, హైదరాబాద్

7. శ్రీ ఉదయ్ భాస్కర్, %జ+వీ%, నాబార్డ్, హైదరాబాద్

8. శ్రీ రాజేష్ కుమార్, %ణవీణ, ాదీ×%, హైదరాబాద్ సర్కిల్

9. శ్రీ ప్రకాష్ చంద్ర బారోర్, %+వీ, ాదీ× ఒ% కన్వీనర్, %ూదీజ%, తెలంగాణ

తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వంలోని లైన్ విభాగాల సీనియర్ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, %==దీ%లు, %ాఖీదీ%లు, చెల్లింపు బ్యాంకుల కార్యనిర్వాహకులు, వివిధ వ్యవసాయ సమాఖ్యలు మరియు %మీావీజు% మొదలైన వాటి ప్రతినిధులు,

2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలోని బ్యాంకుల పనితీరును హైదరాబాద్ సర్కిల్‌లోని %ాదీ× ణవీణ% శ్రీ రాజేష్ కుమార్ ఈ క్రింది విధంగా ప్ర??స్తితించారు:

? 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ. 60,477 కోట్లు పెరిగాయి మరియు మొత్తం డిపాజిట్లు రూ. 8,40,430 కోట్లుగా ఉన్నాయి.

? బ్యాంకులతో మొత్తం అడ్వాన్సులు రూ. 1,02,302 కోట్లు పెరిగాయి మరియు అన్ని బ్యాంకుల అడ్వాన్సులు రూ. 10,81,361 కోట్లుగా ఉన్నాయి.

? %జణ% నిష్పత్తి 100 శాతం పైన కొనసాగుతోంది మరియు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇది 125.53% నుండి 128.67%కి పెరిగింది.

? ఈ సంవత్సరంలో, బ్యాంకులు రూ.73,105 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలను పంపిణీ చేసి, వార్షిక లక్ష్యాలలో 80.52% సాధించాయి.

బ్యాంకులు వ్యవసాయ అనుబంధ, వ్యవసాయ మౌలిక సదుపాయాలు మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రూ.64,241 కోట్ల పెట్టుబడి క్రెడిట్‌ను పంపిణీ చేశాయి, లక్ష్యాలలో 104.87% సాధించాయి.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యతా రంగం కింద బ్యాంకులు రూ.580 కోట్ల విద్యా రుణాలను మరియు రూ.3,433 కోట్ల గృహ రుణాలను పంపిణీ చేశాయి.



## హనుమాన్ పూజలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**శేరిలింగంపల్లి, మే 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధి లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో రాచమళ్ళ కృష్ణ గౌడ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, మన్నే సురేష్ ముదిరాజ్, శ్రీను, కొంచె శివరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా హనుమాన్ జన్మోత్సవం

**యాచారం, మే 22 (ప్రజాజ్యోతి):** నందివనపర్తిలోని శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో గురువారం శ్రీ హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా భక్తాంజనేయునికి అభిషేకం, పవమాన హోమం, పూర్ణాహుతి, అఖండ హారతి ప్రసాద వితరణ ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యువత బైక్ ర్యాలీ ద్వారా నందివనపర్తి క్షేత్ర పరిధిలోని గంటోనిబావి, బొల్లిగుట్ట తాండా, నీలిపోచమ్మతాండా, అయ్యావారిగూడ ఇతర ప్రాంతాల్లో హనుమాన్ విగ్రహాలను, దేవాలయాలను సందర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సంకల్ప భవన్ పై ధ్వజారోహణ, రాత్రి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞానసరస్వతి సేవాసమితి సభ్యులు రాఘవేంద్రశర్మ, మూడేడ్ల వెంకట్ రెడ్డి, రామనాథం, చిన్న జలంధర్ రెడ్డి, నిఖిల్, సంతోష్ కుమార్, మాతృ మండలి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముత్పూర్ గ్రామంలో వరిదాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

**షాబాద్ మే 22(ప్రజా జ్యోతి):** రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఇచ్చి మద్దతు ధర రూ. 2320 తో పాటు 500 బోనస్ పొందండి %ఋఎం% ఛైర్మెన్ దామోదర్ రెడ్డి కొందుర్గ్ మండలం ముత్పూర్ గ్రామంలో వరిదాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన %జుఋఎం% చైర్మన్ దామోదర్ రెడ్డి, %ణఎఎ% ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, తూంపల్లి రాంచెంద్రయ్య, ఉత్తరాస్ పల్లి ఎంపీటీసీ తనయుడు అంజి రెడ్డి, కొందుర్గ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొరిగే నరేందర్, కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, మే 22 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన రజియా బేగం గుండెపోటుతో రాత్రి మరణించారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వారి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి 7000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశం పుల్లారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కంకాల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు దొక్కా లింగం, నరేష్ గౌడ్, గొడుగు చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, రవి గౌడ్, రహీం, ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, మే 22 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన రజియా బేగం గుండెపోటుతో రాత్రి మరణించారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వారి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి 7000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశం పుల్లారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కంకాల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు దొక్కా లింగం, నరేష్ గౌడ్, గొడుగు చంద్రశేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, రవి గౌడ్, రహీం, ఉన్నారు.

## ప్రతి గ్రామంలో భూగర్భ జలాలు పెంపొందించి,ం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**గద్వాల మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలో స్వచ్ఛమైన నీరు,పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి తాగు నీరు,పారిశుద్ధ్య కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో భూగర్భ జలాలను రక్షించడానికి,వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి రూఫ్టాప్ రైన్వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు.ప్రతి గ్రామంలో భూగర్భ జలాలు పెంపొందించి,పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,రైతులకు బోర్వెల్ల వినియోగంపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పిహెచ్సీలు, ప్రభుత్వ ఆసుపత్రులు,అంగన్వాడీ కేంద్రాల్లో రైన్వాటర్ హార్వెస్టింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి మండలానికి అవసరమైన భూగర్భ జల ప్రాజెక్టులకు సంబంధించిన మంజూరు లిస్టును తయారు చేసి,పురోగతి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

## మహాత్మా శ్రీ బసవేశ్వర విగ్రహా ప్రారంభోత్సవానికి వేలాదిగా తరలి రావాలి

**సంగారెడ్డి , మే 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతంలోని హుగెల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన మహాత్మా బసవేశ్వర విగ్రహా ప్రారంభోత్సవానికి శుక్రవారం జహీరాబాద్ కు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్నటువంటి వీరశైలింగత్, లింగ బలిజ నాయకులు, కులస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పృథ్వీరాజ్, మల్లికార్జున పాటిల్ లు పిలుపునిచ్చారు.

**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

శుక్రవారం ఉదయం 10 గంటలకు జహీరాబాద్ ప్రాంతంలో గల మహాత్మ బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని , అనంతరం ముఖ్యమంత్రి జహీరాబాద్ లో పలు కార్యక్రమాలను



పాల్గొని ప్రారంభించనున్నారని, అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారని వారు వివరించారు. కావున పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి నాయకులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 22 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ మండలంలోని భూత్పూర్ గ్రామంలో జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ జి. నరసింహులు మాట్లాడుతూ గ్రామం బాల్యవివాహాలు,బాల కార్మికులు లేని గ్రామంగా మారటానికి గ్రామ ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు. పిల్లలు ఎటువంటి సమస్యలకైనా గురవుతుంటే 1098 చైల్డ్ హెల్ప్లైన్ నంబర్కు ఎప్పుడైనా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ హెల్ప్లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. లీగల్ అడ్వకేట్ కవిత మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం నిషిద్ధమని, ఇటువంటి పెళ్లిళ్లు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల మఖ్తల్ మండల పరిధిలో నాలుగు బాల్యవివాహాల కేసులు



నమోదు అయినట్లు తెలిపారు. అలాగే పోక్సో యాక్ట్ మరియు సంబంధిత చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది మరియు ఎంపీటీసీ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## రావులపల్లి రోడ్డును వెంటనే పూర్తి చేయాలి



**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి):** గత రెండేళ్లుగా అసంపూర్తిగా ఉన్న చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం రావులపల్లి గ్రామ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లను తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఆదేశించారు. శంకర్పల్లి సీనియర్ నేత ధర్మన్నగారి వెంకట్ రెడ్డి,రావులపల్లి చెందిన మాజీ సర్పంచులు రాములు, కె హనుమంత్ రెడ్డి తో పాటు గ్రామస్తులు గురువారం ఉదయం ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందించారు. నిధులుండి టెండర్లు పూర్తయిన కాంట్రాక్టర్ హనుమంత్ రెడ్డి రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయడం లేదని మహేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫలితంగా గ్రామానికి చెందిన చాలా మంది తవ్వేసిన గుంతలు పడ్డ రోడ్డులో కిందపడి గాయాల పాలయ్యారని, ఆస్పత్రుల పాలయ్యారని వారు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని పైగా తమ గ్రామస్తులు ఎవరైనా అడిగితే రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి దభయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి జిల్లా పంచాయతీరాజ్ ఈఈ శ్రీరాములు తో మాట్లాడారు. అలాగే కాంట్రాక్టర్ హనుమంత్ రెడ్డితో సైతం చర్చించారు. నిధులు విడుదల ఆలస్యమైందన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాలేదని హనుమంత్ రెడ్డి వివరించారు. గ్రామస్తులను సముదాయిస్తూ మరోవైపు నిధులు ఉన్నంతవరకు పూర్తి చేయాలని అవసరమైతే, స్పీకర్ తదితరులతో కలిసి రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన నిధులను అందించే ఏర్పాటు చేస్తామని మహేందర్ రెడ్డి ఆయనకు హామీ ఇచ్చారు. రోడ్డుతో రావులపల్లి గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మహిళలు, వికలాంగులు, వృద్ధులు, ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన వివరించారు. అవసరమైతే జిల్లా మంత్రి, అలాగే సీఎం గారితో చర్చించి నిధులు వచ్చే ఏర్పాటు చేస్తానని, అయితే ఇటీవల మరో రెండు కోట్ల నిధులు మంజూరు అయినందున వెంటనే ఆ పనులు సైతం చేపట్టాలని ఆయన ఆదేశించారు.




## పేద విద్యార్థులకు విద్య అందించి,వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

**గద్వాల మే22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సామాజిక సంస్కర్త భాగ్య రెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి కార్యాలయ అధికారులు,సిబ్బంది పూల మాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డీసీ ఆర్బి ఎస్సై శేఖర్ మాట్లాడుతూ,భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్త,అంటరానితనానికి వ్యతిరేకంగా,జోగిని మరియు దేవదాసి వ్యవస్థల నిర్మూలనకు కృషి చేశారని,అణగారిన వర్గాల ఉన్నతికి పాటు పడ్డారని కొనియాడారు.స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు,సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని,హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని అన్నారు.స్వాతంత్ర రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు,అసమానతలు,మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని అన్నారు.

## జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలి:

ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి నాయక్

**గద్వాల మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ,వర్షాకాలం వచ్చేసరికి రైతులు పంటలు వేసుకుంటారని, అప్పుడు సర్వే చేయడం కష్టమవుతుందన్నారు.అందుచేత మిగిలిన భూసేకరణ సర్వేను పదిహేను రోజుల్లోపు పూర్తిచేయాలని సూచించారు.ప్రధానంగా 99,100 ప్యాకేజీలలో జరిగే ఈ భూసేకరణపై దృష్టి సారించాలనీ సూచించారు.ముఖ్యంగా చింతరేవుల, శెట్టి ఆత్మకూరు,మెల్లచెరువు గ్రామాల్లో భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ప్రతి దశలో పురోగతిపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని అన్నారు. రైతులను ఒప్పించి భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.15 రోజుల్లో సర్వే చేయించి అవార్డు స్టేజి కి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ,నీటి పారుదల శాఖ ఎస్ఈ రహీముద్దీన్,ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలి

**గద్వాల మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని,వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం గద్వాల్ మండలంలోని చెనుగొనిపల్లి, గుంటిపల్లి గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి,తేమ శాతం,లారీ లోడింగ్, ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున,ధాన్యం తడిపోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం 17%కు చేరగానే వెంటనే సంచుల్లో నింపి,లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని,వర్షాలు వచ్చినపుడు వాహనాలు వచ్చే వరకు సంచులను టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని,డేటా పకడ్బందీగా ఉండేలా చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రానికి అవసరమైన గన్ని సంచులు,లారీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ చేసి రైతులకు వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మంజూరైన ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**మహబూబ్ నగర్ మే 22 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం పై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, గృహ నిర్మాణ శాఖ డి.ఈ.లు, ఏ. ఈ లు, మున్సిపల్ కమిషనర్ లు,ఎం.పి.డి.ఓ.లతో ఏర్పాటు చేసిన చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినవి ఎన్ని మార్క్ ఔట్, బేస్మెంట్ లెవెల్ ఉన్నాయి, నిర్మాణాలు ఏ ఏ దశలలో ఉన్నాయి సమీక్షించారు. మొదటి విడతలో 1244 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 541 ఇండ్లకు మార్క్ అవుట్ చేయడం జరిగిందని,134 బేస్ మెంట్ లెవెల్ లో,7 రూఫ్ లెవెల్ లో నిర్మాణాలు ఉన్నట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు వివరించారు.73 మందికి బిల్లులు నిర్మాణ దశ ననుసరించి బిల్లులు అందినట్లు వెల్లడించారు. రెండవ విడత లో 7044 మంజూరు చేసినట్లు,3796 ప్రొసీడింగ్స్ జనరేట్ చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. రెండవ విడత మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ ప్రజా ప్రతినిధుల చే పంపిణీ చేయాలని సూచించారు.ఏమంజూరు చేసిన వాటిని మార్క్ ఔట్ చేసి పండుగ వాతావరణం లో




గ్రౌండింగ్ చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు నిర్మాణాలు మొదలు పెట్టని వారి గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి కారణాలు అన్వేషించి లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణాలు చేసుకునేలా తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణం మంజూరు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మావోయిస్టు నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 22:** మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని,వెంటనే ఈ బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలలి,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ,ప్రజా సంఘాల డిమాండ్ సిపిఐ ఎం-ఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో ప్లకార్డులతోరాస్తారోకో నిర్వహించారు.వారు మాట్లాడుతూ..బుటకపు హత్యలు చేసి చంపిన 28 మందిలో ఆదివాసీ ప్రజలు మావోయిస్టు పార్టీ సభ్యులు నాయకులు ఉన్నారనీ అన్నారు. చత్తిస్గడ్ రాష్ట్రం అబూజ్ మడ్ అడవుల్లో ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలను, మావోయిస్టు సానుభూతిపరులను అత్యంత క్రూరంగా హత్య చేశారని తెలిపారు. బుధవారం సాయంత్రం మావోయిస్టు జాతీయ కార్యదర్శి కేశవరావును నిరాయుదుడిగా పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ కథలల్లుతున్నారని,ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అడవి సంపదను ఇతర దేశాలకు తరలించడంలో భాగంగా ఆదాని,అంబానీలకు మూకుమ్మడిగా అడవిని కట్టబెడుతున్నారని, అందులో భాగంగానే ఈ ఆపరేషన్ కగార్ పేరుతో నారాయణపూర్, దంతెవాడ,బీజాపూర్, కొండగావ్, జిల్లాలతో పాటు తెలంగాణలో కర్రిగుట్ట తదితర అడవులను జల్లెడ పట్టి ఆదివాసీలను చంపడం అత్యంత దుర్మార్గ చర్య అని అన్నారు.





## ఎంపీ ఈటెల రాజేందర్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన శివకుమార్ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 22:** మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కు గురువారం నాడు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్,రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో జూన్ 5వ తేదీన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి బాబా,విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని,ఆయన గుర్తు చేశారు.హనుమకొండ నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి కార్పొరేటర్ దాస్యం అభినవ భాస్కర్ తో కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ ను ఘనంగా సన్మానించి, విగ్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కోరినట్లు శివకుమార్ గౌడ్, చెప్పారు.శ్రీ దత్తాత్రేయ మహా స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా స్వామి దివ్యమూర్తుల ప్రాముఖ్యతను వారికి తెలియడం జరిగింది. తనకు అందిన ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి హాజరవుతారని వారితో అన్నారు.

## స్వర్గీయ నరసింహారెడ్డి అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 22::** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ ఆర్,నరసింహారెడ్డి అంత్యక్రియలు గురువారం నాడు కొత్తపేట గ్రామంలో జరిగాయి.అంత్యక్రియలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మంచి వ్యక్తిని కోల్పోయామని ఆమె విచారం వ్యక్తం చేశారు.స్వర్గీయ నరసింహారెడ్డి ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడు కాబట్టి వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు బంధుమిత్రులు అభిమానులు,పెద్ద ఎత్తున హాజరై నరసింహారెడ్డి తో ఉన్న బంధాన్ని గుర్తు చేసుకుని విచారం వ్యక్తం చేశారు.అంత్యక్రియల కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మాజీ జడ్పీటీసీ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షులు వై రమణ గౌడ్,జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్,జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి,తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల తొలి వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ

**రాయపోల్ మే 22 ప్రజా జ్యోతి :** భారతదేశ చరిత్రలో అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన తెలంగాణ తొలి దళిత కిరణం భాగ్యరెడ్డి వర్మ అని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు.గురువారం రాయపోల్ మండలం కేంద్రంలో భాగ్యరెడ్డివర్మ 137 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తూ తోటి సమాజంతో ఆత్మగౌరవంగా జీవించడానికి నడుం బిగించిన మహనీయులు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. సామాజిక న్యాయం కోసం తొలి పునాది రాయి వేసి తన ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసిన మహా నాయకులు, హైదరాబాద్ దక్కన్ పీఠభూమి పుత్రుడు తొలి దళిత కిరణ మాదిరి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. హైదరాబాద్ లోని ఇసామియ బజార్ లో మాదరి రంగమాంబ- వెంకయ్యలకు 22 మే 1888 లో భాగ్యరెడ్డి వర్మ జన్మించారు. ఆయన దళిత అణగారిన వర్గాల తొలి సూర్యుడై ఆత్మగౌరవ పోరాటానికి పునాది వేశారు. దేశంలో అణగారిన వర్గాల సమానత్వం కోసం వివిధ ప్రాంతాలలో పోరాటాలు చేస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి,డా.బి.ఆర్.అంబేడ్కర్ వంటి మహనీయులతో కలిసి



పని చేసిన గొప్ప నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. దళితుల కోసం పని చేస్తూనే సమాజంలో దురాచారాలైన మద్యపాన నిషేధం,బాల్య వివాహాల వ్యతిరేక పోరాటం,జోగిని వ్యవస్థ రద్దు చేయాలని, సమాజంలో మూఢనమ్మకాలు తొలగించడానికి ఆయన వంతు కృషి చేశారు. ప్రధానంగా నిజాం ప్రభుత్వ హాయంలో ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్న సమయంలో బాలికల కోసం ప్రత్యేకంగా 1924 వ సంవత్సరంలో 26 తెలుగు మీడియం పాఠశాలలో ప్రారంభం చేసిన గొప్ప త్యాగశీలి మాధురి భాగ్యరెడ్డి వర్మ అన్నారు.

# తులను రోడ్డు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**తొగుట మే22 (ప్రజా జ్యోతి )** రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుట లో జీలుగ విత్తనాల కోసం రైతులు రైతు వేదిక వద్ద రోడ్డుపై రాస్తారోకో చేశారు. రైతులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొని ఆయన మాట్లాడారు. రోహిణి కార్తె వొస్తున్నా సకాలంలో జీలుగ, జనుము విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మండలానికి 200 బస్తాలు వొస్తే రైతులకు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు.. ముందస్తు సమాచారం లేకుండా విత్తనాలు పంపిణీ చేస్తున్నారని, చివరి గ్రామాల రైతులకు అందడం లేవన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రూ: 1100 వొచ్చే పచ్చి రొట్ట విత్తనాలను నేడు రూ: 2200 వరకు పెంచడం రైతులపై భారం మోపడమే అవుతుందన్నారు.. రైతు భరోసా, రుణమాఫీ అందించడంలో, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.. ఎరువులు, విత్తనాల కోసమే కాదు చివరకు జీలుగ, జనుము విత్తనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.. రైతులు



ఆందోళన చేస్తుండటంతో మండల వ్యవసాయధికారి మోహన్ అక్కడికి రైతులను సముదాయించే ప్రయత్నం చేయగా రైతులు ఆయనను నిలదీశారు.. రైతులకు సరిపడే విత్తనాలు ఎందుకు అందిస్తాలేరని ప్రశ్నించారు.. రెండు రోజుల్లో అందరికి విత్తనాలు అందిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. విత్తనాలు అందని రైతులకు ముందస్తుగా టోకెన్లు అందించారు..ఆందోళన కార్యక్రమం లో మండలం లోని గ్రామాల రైతులు పాల్గొన్నారు..

## ఐకెపి కేంద్రాలను సందర్శించిన - సిద్దిపేట జిల్లా దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి





**రాయపోల్ మే 22 ప్రజా జ్యోతి :** గత రెండు రోజుల నుంచి కురిసిన అకాల వర్షాల కారణంగా ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యం పరిస్థితి మరియు రైతుల ఆవేదన తెలుసుకోవడానికి గురువారం సిద్దిపేట జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా సభ్యులు బాగన్నగారి రవీందర్ రెడ్డి రాయపోల్ మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించి అక్కడి అధికారి ఏపీఎం కిషన్ మరియు రైతులను అడిగి పరిస్థితులు తెలుసుకొని ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధికారులకు ఫోను ద్వారా వివరించి రైతులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరడం జరిగింది. ఇప్పటికే ఐకేపీలలో ఉన్న ధాన్యాన్ని వీలైనంత తొందరగా రైస్ మిల్లులకు లేదా గోడౌన్లకు తరలించే ఏర్పాట్లు చేయాలని అందుకు అవసరమైన ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కోరడం జరిగింది. ఐకెపి కేంద్రంలో ఉన్న రైతులతో మరియు హమాలీ సంగం పెద్దలతో మాట్లాడి ఇలాంటి కష్టకాలంలో ఒకరికొకరు సహకరించుకొని అధికారుల సూచనలు పాటిస్తూ వీలైనంత త్వరలో క్లిష్ట పరిస్థితులలో నుంచి బయటపడే మార్గం కోసం కృషి చేయాలని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ రైతులకు ఖచ్చితంగ న్యాయం జరిగేలా కృషి చూస్తామని బరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆస కిషన్, సీసీ కిష్టయ్య, సిఏ, రైతులు తదితరులు పాల్గొన్నారు.